క్లుప్తంగా

స్టడీ మెటీరియల్ పంపిణీ

నార్కట్‌పల్లి : మండలంలోని బి వెల్లంల, కొత్తగూడెం ప్రాథమిక పాఠశాలల్లో 4వ తరగతి విద్యార్థులకు విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ సోమవారం గురుకుల స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు వినీత, శ్రీనివాస్, కోఆర్డినేటర్ నడిగోటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు అంజయ్య, సరిత, సురేష్, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందిస్తున్న అసోసియేషన్ సభ్యులు

నల్లగొండ: అనారోగ్యంతో బాధపడుతున్న ఫొటోగ్రాఫర్ ఐతరాజు రవికి సోమవారం నల్లగొండ పట్టణ ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ. 23,300 ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో ఫొటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు కంభంపాటి రవి, ప్రధాన కార్యదర్శి దాసపత్రి జనార్దన్, కోశాధికారి నాగరాజు, ధనంజయ గౌడ్, గంధం రూపేంద్ర కుమార్, సామల వెంకటేశ్వర్లు, సప్తగిరి, సయ్యద్ కలిముల్లా, బుక్క రాజేష్ పాల్గొన్నారు.

డాక్టర్ నర్సింహకు సత్కారం

చిట్యాల: మండలంలోని వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఉబ్బు నర్సింహ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ వైద్యాధికారిగా అవార్డు అందుకున్నారు. దీంతో వెలిమినేడు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పీహెచ్‌సీ ఆవరణలో సోమవారం డాక్టర్ నర్సింహను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, కొంపెల్లి వెంకట్‌రెడ్డి, అంతటి పారిజాత నర్సింహగౌడ్, వట్టిపల్లి యాదయ్య, కాటం సత్తయ్య, పుల్లయ్య, పబ్బుగిరి ప్రసాద్, శ్రవణ్‌కుమార్, నరేష్, శివకుమార్, అమీర్, శివ, బైకాని స్వామి పాల్గొన్నారు.

ఫీజు బకాయిలను విడుదల చేయాలి

నల్లగొండ టౌన్ : రాష్ట్ర వ్యాప్తంగా బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు రూ.4600 కోట్లను వెంటనే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు ఐతగోని జనార్దన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రైవేటు యూనివర్సిటీల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని, యూనివర్సిటీ విద్యార్థులకు మెస్ చార్జీలను ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నర్సింగ్ శివకుమార్, కన్నెబోయిన పరమేష్‌యాదవ్, శంకర్, ఏర్పుల శ్రవణ్, మహేష్, పృథ్వీరాజ్, మణికంఠ, సతీష్, హరికృష్ణ, శివ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల: మండలంలోని చిన్నకాపర్తి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కార్యవర్గాన్ని సోమవారం ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మేడి శంకర్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరసాని గోపాల్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గ్రామశాఖ అధ్యక్షుడిగా వలిగొండ సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా బోయ లింగస్వామి, ప్రధానకార్యదర్శిగా గంధం రవి, కార్యదర్శిగా పాలిమెర శంకర్, సహాయ కార్యదర్శిగా సుక్క కుమార్, ప్రచార కార్యదర్శిగా పాలిమెర శ్రీధర్‌లతో పాటు మరికొందరు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మేడి కృష్ణ, వలిగొండ రామచంద్రం, పెరిక ఈశ్వరయ్య, పెరిక సైదులు, దేశపాక సైదులు, హెచ్చు మారయ్య, స్వామి పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యదర్శిగా శంకర్‌గౌడ్



నల్లగొండ టౌన్ : బీసీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నల్లగొండ పట్టణానికి చెందిన కొన్నే శంకర్‌గౌడ్ నియమితులయ్యారు. సోమవారం హైదరాబాద్‌లో జరిగిన బీసీ ఉపాధ్యాయ సంఘం సమావేశంలో శంకర్‌గౌడ్‌కు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకర శ్రీనివాసరావు నియామక పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జి.వీరప్ప, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వై.గోపాలకృష్ణ, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి వంద.. బడికి చందా



చందా అందజేస్తున్న గ్రామస్తులు

నార్కట్‌పల్లి : మండలంలోని కొండపాకగూడెం ప్రాథమిక పాఠశాలను దాతల సహకారంతో అభివృద్ధి చేసేందుకు ఇంటికి వంద.. బడికి చందా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించినట్లు మాజీ సర్పంచ్ కొమరబోయిన మల్లేషం, మామిడి సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రథమంగా మామిడి సుధాకర్‌రెడ్డి రూ.1200 చెల్లించడంతో 20 మంది గ్రామస్తులు పాఠశాలకు చందా ఇచ్చినట్లు పేర్కొన్నారు. గ్రామంలోని ఇంటికి ప్రతి నెలా రూ.100 ఇవ్వాలని తీర్మానం చేసినట్లు వివరించారు.

ఘనంగా వసంత పంచమి వేడుకలు

రామగిరి(నల్లగొండ): వసంత పంచమి వేడుకలను నల్లగొండ పట్టణంలోని సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి అమ్మవారికి పూజలు చేశారు. విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. కార్యక్రమంలో డీఈఓ భిక్షపతి, ప్రిన్సిపాల్ అనిత, దోసపాటి శ్రీనివాసులు, ప్రభాకర్, చిలుకూరి పరమాత్మ, లక్ష్మీనారాయణ, మిట్టపల్లి రాజేందర్, రేపాల మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పలకలు, నోట్‌పుస్తకాలు పంపిణీ

నల్లగొండ టౌన్: వసంత పంచమి సందర్భంగా సేవా భారతి ఆధ్వర్యంలో సోమవారం నల్లగొండలోని గాంధీనగర్, శివరాం నగర్ కాలనీల్లో గల అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పలకలు నోట్ బుక్స్ అందజేశారు. కార్యక్రమంలో ఎస్పీఆర్ పాఠశాల కరస్పాండెంట్ నన్నూరి రాంరెడ్డి, తేలు సైదులు, సంకటి వీరేష్, రాహుల్, వంశీ, అమరేష్, సందీప్ శ్రీను, కిషన్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

కనకదుర్గ ఆలయంలో ..

చిట్యాల: పట్టణంలోని శ్రీకనక దుర్గ ఆలయంలో వసంత పంచమి వేడుకలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అర్చకుడు గోవింద్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు.



రామగిరి(నల్లగొండ): పూజలు ప్రారంభిస్తున్న డీఈఓ భిక్షపతి

అనంతరం ఆలయంలో పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.

శాలిగౌరారం: అడ్లూరు గ్రామంలో గల శ్రీవీణ గాన నృత్య సరస్వతి ఆలయంలో సోమవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా జరిగాయి. సరస్వతి దేవిని దర్శించుకునేందుకు వివిధ జిల్లాలు, పట్టణాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో 350కు పైగా అక్షరాభ్యాసాలు జరిగాయి. సుమారు 1500 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించినట్లు ఆలయ పూజారి, వంశపారంపర్య ధర్మకర్త పానుగంటి అశోకాచారి తెలిపారు.



చిట్యాల : శ్రీ కనకదుర్గ ఆలయంలో ..

అంగన్‌వాడీ కేంద్రాల్లో ..

మర్రిగూడ : వసంత పంచమి సందర్భంగా మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం మూడు సంవత్సరాలు నిండిన చిన్నారులకు ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ముమ్మడి యశోద ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా చిన్నారుల తల్లులు పి.యాదమ్మ 20 పలకలు, ఎండీ.సేహాత బుసుం రెండు చాపలు అంగన్‌వాడీ కేంద్రాలకు అందించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రమాదేవి, విమలాదేవి, లక్ష్మీ, సరళ, హెల్పర్ హలీమా, చిన్నారులు, తల్లులు పాల్గొన్నారు.



నల్లగొండలోని తులసీనగర్ భక్తాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం



మర్రిగూడ : అంగన్‌వాడీ కేంద్రంలో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న సూపర్‌వైజర్ యశోద



శాలిగౌరారం : అడ్లూరులో అక్షరాభ్యాసం చేయిస్తున్న అర్చకులు

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం



శాలిగౌరారం: నిరసన వ్యక్తం చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు



చండూరు : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

చండూరు : కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీఐటీయూ చండూరు మండల కన్వీనర్ జెర్రిపోతుల ధనంజయ విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ సోమవారం మండల కేంద్రంలోని చౌరస్తాలో సీఐటీయూ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ధనంజయ మాట్లాడుతూ కేంద్రం ప్రకటించిన బడ్జెట్‌లో వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. కార్యక్రమంలో చిట్టిమల్ల లింగయ్య, ఈరటి వెంకటయ్య, బొమ్మరగోని యాదయ్య, బల్లెం స్వామి, కృష్ణయ్య, నగేష్, నరేష్, సుమన్, శేఖర్, నరసింహ, జానీ, భిక్షం, చిరంజీవి, సత్యనారాయణ, సత్తయ్య, శ్రీను, అంజి, రమేష్, కుమార్, సురేష్ పాల్గొన్నారు.

తిప్పర్తి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు శాపంగా మారిందని సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం అన్నారు. సోమవారం తిప్పర్తి మండల కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. అనంతరం భిక్షం మాట్లాడుతు రాష్ట్రంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నా బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కార్యక్రమంలో భీమగాని గణేశ్, ఆకిటి లింగయ్య, మంత్రాల మంగమ్మ, భార్గవి, నలపరాజు యాదయ్య తదితరులు ఉన్నారు.

ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం

శాలిగౌరారం: కేంద్ర బడ్జెట్‌లో బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి అధిక నిధులు కేటాయించకుండా అన్యాయం చేసిందని ఆరోపిస్తూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బొల్లికొండ గణేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండపల్లి కొమరయ్య పాల్గొన్నారు.

ఓర్వలేకనే దిష్టిబొమ్మ దహనం

శాలిగౌరారం: బీజేపీ ప్రభుత్వానికి ప్రజల నుంచి వచ్చిన ఆదరణ చూసి ఓర్వలేక కాంగ్రెస్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిష్టిబొమ్మను దహనం చేశారని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ జమ్ము రమేశ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు తోట వినోద్, షేక్ సయ్యద్, అయితగోని గణేశ్, చాడ శ్యాంసుందర్‌రెడ్డి, బాషబోయిన వెంకన్న, రాచకొండ సందీప్, ఊడుగు రమేశ్‌లు పాల్గొన్నారు.

బోరుమోటారు ప్రారంభం

శాలిగౌరారం: మండలంలోని ఊట్కూరు గ్రామంలో గల గంగదేవమ్మ ఆలయంలో నూతనంగా వేసిన బోరుమోటారును నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, కుర్ర లింగయ్య, వేముల ఇద్దయ్య, బొడ్డు సోమలింగయ్య, బొడ్డు సోమయ్య, షేక్ జహంగీర్, సుల్తాన్ వెంకన్న, వేముల గోపినాథ్, రావుల సైదులు, శ్రీను సయ్యద్, రామలింగయ్య, సత్యనారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తిప్పర్తి : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేశ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో భవన నిర్మాణ కార్మికులు చేపట్టిన సమ్మెలో ఆయన పాల్గొని మాట్లాడారు.కార్మికులకు ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వెల్ఫేర్ బోర్డు కార్డులు జారీ చేయాలని కోరారు. సమ్మెకు సీపీఎం మండల కార్యదర్శి మన్నెం భిక్షం, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు తండు నర్సింహగౌడ్ మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో కార్మికుల కిరణ్, ముర్సు భిక్షం, పల్లె జానయ్య, సైదులు, ప్రసాద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఏఎమ్మార్పీ కాల్వలో పూడిక తొలగింపు



నెల్లిబండ శివారులో చెట్లు, పూడిక తొలగింపు తరువాత ప్రధాన కాల్వ



పూడిక, చెట్ల తొలగింపు తర్వాత నకిరేకల్ శివారులో ఏఎమ్మార్పీ కాల్వ ఇలా..

సాక్షి ఎఫెక్ట్..

నకిరేకల్ : ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వ కంప చెట్లు, పూడికతో నిండిపోవడంతో సాగు భూములకు నీరందక రైతులు ఇబ్బందులు పడ్డారు. దీంతో సాక్షి దినపత్రికలో ఇటీవల ‘అస్తవ్యస్తంగా ఏఎమ్మార్పీ కాల్వలు’ అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు కంపచెట్లు, పూడిక తొలగింపునకు శ్రీకారం చుట్టారు. కాల్వలో ఇరువైపులా దట్టంగా పెరిగిన కంపచెట్లను జేసీబీతో తొలగించారు. నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు చేపట్టారు. దీంతో పానగల్ రిజర్వాయర్ నుంచి దిగువకు నీటి విడుదల చేసిన సమయంలో సాఫీగా నీరు ప్రవహించడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

30వేల ఎకరాలకు సాగు నీరు..

సాగు నీటి సౌకర్యాలు మెరుగుపరిచేందుకు ఎంతో లక్ష్యంతో ఎలిమినేటి మాధవరెడ్డి ప్రాజెక్టు (ఎస్ఎల్‌బీసీ) ప్రధాన కాల్వ నిర్మించారు. జిల్లాలో 136 కిలోమీటర్ల పొడవు ప్రవహించే ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నకిరేకల్ మండలం చివరిగా ఉంది. నల్లగొండలోని పానగల్లు ఉదయ సముద్రం నుంచి నకిరేకల్ మండలంలోని నడిగూడెం వద్ద ఉన్న మూసీ రిజర్వాయర్‌లో ఈ ఏఎమ్మార్పీ కాల్వ కలుస్తుంది. ఈ కాల్వ చివరి ప్రాంతంగా ఉన్న నకిరేకల్ నియోజకవర్గంలోని నకిరేకల్, కట్టంగూర్, కేతేపల్లి మండలాల్లో మొత్తం 30వేల ఎకరాలకు ఈ కాల్వ ద్వారా సాగు నీరందించాల్సి ఉంది. డీ-40 నుంచి చివరి డిస్ట్రిబ్యూటరీ డీ-55 వరకు మొత్తం 16 డిస్ట్రిబ్యూటరీల ద్వారా నియోజకవర్గానికి సాగు, తాగు నీరు అందించాలనే లక్ష్యంతో ఈ కాల్వ నిర్మించారు. పానగల్ ఉదయసముద్రం నుంచి దిగువన ఉన్న ఏఎమ్మార్పీ కాల్వకు నీటిని విడుదల చేయాలి. ఇక్కడి నుంచి నీటి విడుదల చేసినప్పటికీ కాల్వల్లో పూడిక, కంపచెట్లతో నిండిపోవడంతో నీటి ప్రవాహం సాఫీగా వెళ్లడంలేదు. సాక్షిలో వచ్చిన కథనానికి అధికారుల స్పందించి కాల్వ నిండా ఉన్న చెట్లను తొలగించడంతో సాక్షికి రైతులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యాంజలిపై అవగాహన

రామగిరి(నల్లగొండ): గిరిజన సంక్షేమ శాఖలో విద్యార్థుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యాంజలి 2.0 సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా కేంద్రంలో గిరిజన హాస్టల్ వార్డెన్లతో సోమవారం అనంత ఈ సొల్యూషన్ సేవా సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాంజలి మేనేజర్ వెంకట్ మాట్లాడుతూ విద్యాంజలి కార్యక్రమం ద్వారా వివిధ సబెక్టులు, ఇంగ్లిష్, యోగా, కంప్యూటర్, కరాటే ట్రైనర్ల ద్వారా నైపుణ్యాలు నేర్పిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రాజ్‌కుమార్, జిల్లా ఎడ్యుకేషనల్ ఆఫీసర్ డీవీ నాయక్, సీఈఓ శ్రీనివాస్, మేనేజింగ్ డైరెక్టర్ మధు కిరణ్, ఏఓ పార్థసారథి, గిరిజన ఆశ్రమ, సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లు తదితరులు పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

రామగిరి(నల్లగొండ): జిల్లా కేంద్రంలోని చర్లపల్లిలో గల పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో బ్రహ్మంగారు-గోవిందమాంబ కల్యాణం సోమవారం వైభవంగా నిర్వహించారు. సురేందర్‌రెడ్డి దంపతులు భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షుడు మారోజు శ్రీనివాసాచారి మాట్లాడుతూ వందేళ్లకు పైగా చరిత్ర ఉన్న ఈ ఆలయంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు శ్రీరామోజు బుచ్చిరామాచార్యులు, సంతోశ్, కమిటీ సభ్యులు నవీన్, సైదులు, బ్రహ్మాచారి, రామాచారి, కోటయ్యచారి, వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, నాగార్జున, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మాదిగ.. డప్పుతో కదిలిరావాలి

చండూరు : హైదరాబాద్‌లోని ఎల్‌బీ స్టేడియం నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ఈ నెల 7న జరిగే లక్షల డప్పులు వేల గొంతుకల మహా ప్రదర్శనకు జబ్బుకు డప్పుతో ప్రతి మాదిగ కదిలి రావాలని ఎమ్మార్పీఎస్ పట్టణ అధ్యక్షుడు ఇరిగి చరణ్ పిలుపునిచ్చారు. సోమవారం చండూరులో లక్షల డప్పులు వేల గొంతుకలు మహా ప్రదర్శన వాల్ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో నల్లగంటి రమేష్ , ఆకారపు యేసు, కురుపాటి శంకర్ , పగిడిమర్రి రవి మాదిగ, ఎలవర్తి లింగయ్య, గంటకంపు అశోక్, బుషిపాక శంకర్, సురేష్, వాసు, విజయ్, శేఖర్, గణేశ్ పాల్గొన్నారు.

కనగల్ : హైదరాబాదులో ఈ నెల 7న జరగనున్న లక్ష డప్పులు, వేల గొంతుల మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు కందుల మోహన్ కోరారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సోమవారం కనగల్ క్రాస్ రోడ్‌లో ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. దుబ్బ సత్యనారాయణ, దేవేందర్, కొండా నరి, కోటయ్య, ఆదిమల్ల సైదులు, మల్లేపల్లి వెంకన్న, ఆదిమల్ల సైదయ్య, నాగరాజు, దుబ్బ సైదులు, దుబ్బ వెంకటేశ్వర్లు, గోపాలు, రాజా, రవి, పెరక శ్రీను, నాగార్జున, ముత్యాలు, అంజయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

నకిరేకల్ : హైదరాబాద్‌లో ఈ నెల 7న చేపట్టనున్న లక్షల డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనను జయప్రదం చేయాలని రూపొందించిన ప్రచార పోస్టర్‌ను నకిరేకల్‌లో ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాచర్ల సైదులు సోమవారం విడుదల చేశారు. కార్యక్రమంలో బోడ సునీల్, మాచర్ల సుదర్శన్, గాదె రాజు, చిట్టిపాక అంజయ్య, చెట్టిపల్లి వెంకన్న, మాచర్ల ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష డప్పులు.. వేల గొంతులు

నార్కట్‌పల్లి : హైదరాబాద్‌లో ఈ నెల 7వ తేదీన నిర్వహించతలపెట్టిన లక్షల డప్పులు.. వేల గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి మేడి శంకర్ కోరారు. సోమవారం కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో చింత శివశంకర్, మంద సుధాకర్, లింగాల రాములు, మంద శంకర్, బండారు రామలింగం, సిరిపంగి స్వామి, మంద ఎల్లయ్య, లింగాల ముత్తయ్య, బండారు చందు, వడ్డేపల్లి నాగరాజు, మంద రవి, శ్రీను సాయి తదితరులు ఉన్నారు.



నకిరేకల్ : పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు



కేతేపల్లి: పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శాలిగౌరారంలో..

శాలిగౌరారం: హైదరాబాద్‌లో జరగనున్న లక్ష డప్పులు.. వేల గొంతులు మహా ప్రదర్శనకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు సోమవారం శాలిగౌరారంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్, మామిడి సర్వయ్య, గూని వెంకటయ్య, నరిగె నర్సింహ, చింత ధనుంజయ్య, వేముల లింగయ్య, గోపినాథ్, బోడ అరుణ్, బట్ట శ్రీను, సైదులు, లక్ష్మణ్, కమలాకర్, అంబేద్కర్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

కేతేపల్లిలో..

కేతేపల్లి: ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ లక్ష డప్పులు.. వేల గొంతుకల పేరిట ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మాచర్ల సైదులు పిలుపునిచ్చారు. సోమవారం కేతేపల్లిలో మహాసభకు సంబంధించిన వాల్ పోస్టర్‌లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోడ సునీల్, జిల్లా ఉపాధ్యక్షుడు వంగూరి ప్రసాద్, ప్రధాన కార్యదర్శి మాచర్ల సుదర్శన్, దండు వెంకటేష్, పెరిక ప్రభాకర్, మట్టి బాలస్వామి, మనిమత్తె రవి, పల్లె గుర్వయ్య, మట్టి ఆనంద్, పెరిక జయరాజు, గాదె రాజు పాల్గొన్నారు.

ఉత్సవాలకు ఆలయం ముస్తాబు



ఆలయంలో స్వామివారి మూలవిరాట్



విద్యుత్‌దీపాలతో లక్ష్మీనారాయణస్వామి దేవస్థానం

కట్టంగూర్ : ఉమ్మడి నల్లగొండ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన ఆలయాల్లో కట్టంగూర్‌లోని శ్రీ లక్ష్మీ నారాయణస్వామి దేవస్థానం ఒకటి. కొలిచిన వారి కోరికలు తీర్చే స్వామిగా ఈ ఆలయంలో లక్ష్మీ నారాయణుడు ప్రసిద్ధిగాంచారు. దశాబ్దాలుగా విరాజిల్లుతున్న ఈ ఆలయంలో ప్రతి మాఘ మాసంలో వచ్చే భీష్మ ఏకాదశి రోజు లక్ష్మీనారాయణ స్వామి, మహాలక్ష్మి అమ్మవార్ల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నెల 8న జరిగే లక్ష్మీనారాయణస్వామి కల్యాణ మహోత్సవానికి దేవస్థానాన్ని ఆలయ కమిటీ సభ్యులు విద్యుత్ లైట్లతో అందంగా అలంకరించారు. ఆలయ పూజారి రామడుగు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పూర్ణాహుతి, ఉత్సవ విగ్రహాలకు పంచామృతాభిషేకాలు, కల్యాణం నిర్వహిస్తామని, భక్తులు అధికసంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డిపల్లి మనోహర్ కోరారు.

ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు

వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 4వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. మంగళవారం గణపతి పూజ, పుణ్యాహవాచనం, ఉత్సవాల అంకురార్పణ, అఖండ దీపారాధన, యాగశాల ప్రారంభ పూజలు నిర్వహిస్తారు. 5న గణపతి హోమం, దుర్గా నవగ్రహ హోమం, 6న రుద్ర సహిత రుద్ర హోమం, శ్రీలక్ష్మీ నారాయణ హోమం, 7న లక్ష్మిగణపతి హోమం, గణపతి హోమం, ఉత్సవమూర్తులకు కుంకుమార్చన, పంచాభిషేకాలు, మంగళస్నానాలు, 8న కల్యాణోత్సవం నిర్వహిస్తారు.

ప్రాక్టికల్ డ్యూటీలు వేయాలని ధర్నా

నల్లగొండ: ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు ఇంటర్ ప్రాక్టికల్స్‌లో డ్యూటీలు వేయాలని కోరుతు సోమవారం నల్లగొండ ఇంటర్‌బోర్డు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీఈఐఓ దస్రూనాయక్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లెక్చరర్లు మాట్లాడుతూ ప్రభుత్వ లెక్చరర్ల మాదిరిగానే ప్రైవేటు కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లకు ప్రాక్టికల్ డ్యూటీల్లో అవకాశం కల్పించాలని కోరారు.



నినాదాలు చేస్తున్న ప్రైవేట్ లెక్చరర్లు

రోడ్డు విస్తరణలో స్పష్టత కరువు !

- మునుగోడులో కొనసాగుతున్న రోడ్డు వెడల్పు, డ్రెయినేజీ నిర్మాణ పనులు
- కట్టడాలను స్వచ్ఛందంగా తొలగించుకుంటున్న దుకాణదారులు

మునుగోడు : మండల కేంద్రంలో ప్రస్తుతం కొనసాగుతున్న రోడ్డు విస్తరణ పనుల్లో స్పష్టత లేకుండా పోయింది. రోడ్డు ఎంతమేరకు విస్తరణ ఉంటుంది, గతంలో ఉన్న దుకాణాలు, ఇళ్లు ఏమేరకు కూల్చివేసుకోవాలనే అయోమయంలో స్థానికులు ఉన్నారు. పేరుకే నియోజకవర్గ కేంద్రమైనా కనీసం సరైన రోడ్లు, డ్రెయినేజీలతో పాటు విద్యుత్ లైట్లు లేక అభివృద్ధికి ఆమడదూరంలోకి వెళ్లింది. దీంతో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని మునుగోడు పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు ఆర్ అండ్‌బీ నిధులు రూ.27కోట్లు మంజూరు చేయించారు. ఆ నిధులతో మునుగోడు గ్రామశివారులోని ఎంపీడీఓ కార్యాలయం నుంచి నల్లగొండ రోడ్డులోని వంతెన వరకు 66ఫీట్ల వెడల్పుతో రోడ్డు విస్తరణతో పాటు రోడ్డుకు ఇరువైపులా డ్రెయినేజీలు, ఫుట్‌పాత్‌తో పాటు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసేందుకు రెండు నెలల క్రితమే పనులు ప్రారంభించారు. అయితే మండల కేంద్రంలో పలువురు దుకాణాదారులు గతంలో రోడ్డును కబ్జాచేసి దుకాణాలను నిర్మించుకున్నారు. ఈ నేపథ్యంలో రోడ్డు మధ్యలో నుంచి 33 ఫీట్ల వెడల్పులో రోడ్డుకు పక్కన ఉన్న ఏదైనా కట్టడాలు ఉంటే స్వచ్ఛందంగా కూల్చివేసుకోవాలని అధికారులు సూచించారు. దీంతో గత 10, 15రోజుల నుంచి ఆ దుకాణాల యజమానులు తమ కట్టడాలను కూల్చివేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. అంతవరకు భాగానే ఉన్నా అధికారుల సూచన ప్రకారం తాము 33 ఫీట్లు మాత్రమే వదిలేస్తే అంతవరకు రోడ్డు వేస్తారా లేకా దుకాణాల ఎదుట వాహనాల పార్కింగ్‌కు స్థలం వదిలేసి రోడ్డు వేస్తారా అనేది అందరిలో అయోమయం నెలకొంది. 33ఫీట్లతో రోడ్డు, డ్రెయినేజీలు, విద్యుత్ లైట్లు ఏర్పాటు చేస్తే వాహనాలు పార్కింగ్ చేసేందుకు స్థలం, ఫుట్‌పాత్ లేకుండా పోతుందని స్థానికులు చర్చించుకుంటున్నారు. ఈ విషయంపై ఆర్‌అండ్‌బీ ఏఈ శిరీష్‌ను వివరణ కోరగా 33ఫీట్ల వెడల్పులో రోడ్డు, డ్రెయినేజీతో పాటు రోడ్డు చివరన విద్యుత్ స్తంభాలు వేస్తామన్నారు. దుకాణాల యజమానులు మరో మూడు నుంచి ఐదు ఫీట్లు వెనక్కి జరిగితే బాగుంటుందని సూచించారు.



రోడ్డుపై ఉన్న తమ ఇళ్లను కూల్చివేసుకున్న యజమానులు

తెమడ పరీక్షలు చేయించుకోవాలి

మునుగోడు: అధికంగా దగ్గు, తెమడ వస్తే వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రితో పరీక్షలు చేయించుకోవాలని డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ కె.కళ్యాణచక్రవర్తి సూచించారు. సోమవారం మునుగోడులో క్షయవ్యాధి నివారణ అవగాహన క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి తెమడ పరీక్షలు చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నర్మద, వైద్య సిబ్బంది మంగీబాయి, అశోక్, అజయ్ కుమార్, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీకి ఫిర్యాదు

నల్లగొండ టూటౌన్: ఎన్నికల కోడ్ అమలులో ఉండగా ప్రధాని మోదీ దిష్టిబొమ్మ దహనం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీజేపీ పట్టణ అధ్యక్షుడు మిర్యాల వెంకటేశం సోమవారం ఎస్పీకి ఫిర్యాదు చేశారు. కాంగ్రెస్ నాయకులు మోదీ దిష్టిబొమ్మ దహనం చేశారని, వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయన వెంట వీరెల్లి చంద్రశేఖర్, విద్యాసాగర్‌రెడ్డి, బీపంగి జగ్జీవన్, పిండి పాపిరెడ్డి, నరేందర్‌రెడ్డి, లగడపురం వెంకటేశం ఉన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

నల్లగొండ: పట్టణంలోని రామ్‌నగర్‌లో సోమవారం కేఎంఎస్ స్పోర్ట్స్ అరెన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ పోటీలను కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ వంగూరి లక్ష్మయ్య, టీపీసీసీ ప్రతినిధి మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్, సమద్, మహమ్మద్ సమీ, కోచ్ బషీర్, బషీద్, సాజిద్, వాజిద్, హష్మీ, రేగట్టె లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



క్రికెట్ ఆడుతున్న గుమ్మల మోహన్‌రెడ్డి